
# ఎదగని మనసు

అడపా రామకృష్ణ



కృష్ణమూర్తి బహు సంతతి గల వృద్ధ బ్రాహ్మడు. మధ్యతరగతి కుటుంబంలో లేమి అనుభవిస్తున్నవాడు: నూటేబదే రూపాయిలజీతంతో ఎన్నేళ్ళనుండి సంసారాన్ని ఎలా యీడ్చుకొస్తున్నాడో అతని ఆకారమే చెప్పేస్తుంది. అస్థిపంజరంపై ఖద్దరు పైజామా, బట్టతల, ఆకుచెప్పులు ముక్కుమీదికి జారిపడే కంటి అద్దాలు నిదర్శనాలు:

పూర్వజన్మ సుకృతమన్నట్లు గర్వంగా చెప్పుకోవటానికి రెండుగదుల పెంకుటిల్లు ఆస్తివుంది: పట్నంలో ఒక మూరుమూల, మురికిసందులో మడతబంచిలా వుంటుందా ఇల్లు. కడగొట్టు ఆడపిల్లే

తప్ప పదునారు ఏండ్లగల పడతులు లేరు కావున ఆ మాత్రమన్నా యింకా మిగిలి వుందనుకుంటాడు కృష్ణమూర్తి. పిల్లలకెప్పుడూ రోగాలు రొష్టులు. భార్యామణికెప్పుడూ తలపోటు, గుండెనొప్పి తప్ప మరొజబ్బు లేనాయింట్లో. కృష్ణమూర్తిలో ఓర్పు, సహనం యింకా ఏదన్నా అలాంటి అర్థం వచ్చేది వుంటే అలాంటిది అందర్లోకన్నా ఒక పాలు ఎక్కువుందనే చెప్పాలి. కృష్ణమూర్తికి శాంతం వుంది అశాంతి వుంది. డబ్బులోటంతప్ప కోపం అసలే లేదు

నెలాఖరు వచ్చేసింది. నేలమీదసాము చేస్తున్నారు ఇంట్లో అంతా. ఎన్ని బాధలొచ్చినా, కష్టనష్టాలు ఎదురైనా ఏమీ కానట్లే యోగిలా మసలుకుంటాడు. అతన్నినమ్ముకుని బ్రతుకుతున్న పెళ్ళాం బిడ్డల్ని ఆకలితో అలమటించనిచ్చే కిరాతకుడు కాడు. వారికోసం తన జీవితాన్నంతా వినియోగిస్తున్నాడు అందుకే తనతోటి వయస్కుల కన్నా త్వరగా వృద్ధాప్యంలో అడుగుపెట్టేశాడు.

శారీరక బాధలవల్లే, మానసిక వ్యవస్థలవల్లే కృష్ణమూర్తిలాంటివారు వృద్ధాప్యంలోకి వేగిరంగా అడుగు పెడతారు అందరికన్నా.

కృష్ణమూర్తి కుటుంబానికి పక్కింటి పిన్నిగారు కాపిటలిస్ట్ ఆమె ఎన్నిమార్లు ముఖంమీద దుమ్ము దులిపినా అణా పైసాలకు వారినే ఆశ్రయించటం తప్ప వేరే గత్యంతరం లేకపోయేది. అడగినా, అరచి చచ్చినా దయతలచరని జాలిగుండె లేదని అనుకోకూడదు. కృష్ణమూర్తి మంచితనంమీద వారికెంతో అభిమానం అడగనిదే పాపం అన్నట్లు అడగానే మూడు రూపాయలు చేతిలో వుంచింది.

ఆరోజు అప్పుతీసుకున్న దాన్లో ఒక రూపాయి జేబులో నిలవజేసి, రెండ్రూపాయలతో బజారుకు బయలు దేరాడు.

అంగడికి వెళ్ళటమంటే కొంచెం దూరమే అయినా తనవారిలాంటివారెంతో మంది అలా హుషారుగా నడిచిపోతుంటే వాళ్ళెంత అదృష్టవంతులో, ఉత్సాహవంతులు అనుకొని వాపోయాడు మూర్తి,

బస్సులు విస్తారంగా తిరుగుతున్నాయి. టింగురంగామన్నట్లు రిక్షాల్లో పలురకాల జంటలు వంటలు చేసుకుని సినిమాలకు, షికార్లకు వెళుతున్నాయి. ఏమిటో ఆరోజులు తలచుకుంటే ఒళ్ళు పులకరిస్తున్నట్లుంటుంది మూర్తికి కాని అంతలోనే చింపిరిజుట్టు ఏడుపుముఖాలు ఇంటి వాతావరణం కంటిముందు మెదలేసరికి మూర్తిముఖం జేవురించింది. సంసారం నిజంగా కల్లోలనాగరం

లిష్టు అంతా వల్లెవేసుకుని సామాగ్రినంతా బుట్టలో వేసుకున్నాడు. షావుకారు తిరిగి పది పైసలు చేతిలో వుంచాడు అది తిరిగి ఎందుకిచ్చాడో అర్థంకాక విచిత్రచూపులు చూస్తుంటే షావుకారే తిరిగి అన్నాడు-

"మా వద్ద పది పైసల పండ్లపొడి లేదండీ" అని. అప్పటికి గాని గుర్తుకు

రాలేదు మూర్తికి. తనింకా కొనవలసిన దేమిటో!

ఖరీదైన దుస్తులతో, టాయిలెట్ ముఖాలతో, అందంగా, నాజూకుగా, ఖరీదైన జోళ్ళతో టిప్‌టాప్‌గా వస్తున్న యువతీ యువకులు ఐస్‌క్రీమ్ షాప్ ఎదురుగా కోకాకోలాలు, గోల్డు స్పాట్‌లు సేవిస్తున్నారు.

మూర్తి మనసు లాగింది. జేబులో రూపాయినోటు మెరిసింది. కోరిక కదిలింది అయినా మనసుని అదుపులో పెట్టుకున్నాడు ఆ తీయని పానీయంతో తృప్తి పడాలనిపించలేదు. ఆ రూపాయి తన సంసారానికి గొప్ప నిధి. దానిని తను ఒక్కడు అనుభవించటం మహాపాతకంగా తోచింది.

అక్కడ్నించి అతికష్టంమీద కదిలాడు డాబాగార్డెన్స్ దగ్గరకొచ్చేటప్పటికి చేతిసంచి కొండంత బరువులా తోచింది మూర్తికి; కాళ్ళు కదలనంటూ మొండికెత్తసాగాయి. నీరసం నిలువునా ఆవరించింది. కాఫీనీళ్ళు ఒంట్లో శక్తినెంతసేపు ప్రొటెక్టు చేస్తాయి?

డాబాగార్డెన్స్ నుంచి పొండపర్తికి ఎనిమిది పైసలు బస్సు టికెట్టు. నడవడమంటే మరిబాధే అంచులోకి నిరాశ, నీరసంతో కూడుకున్న మనిషి కృష్ణమూర్తి.

బస్సు వస్తున్నట్లగపడింది బస్సులో పోదామా? వద్దా? ఏం చేయాలి? ఎనిమిది పైసలు పోతే పోయాయి, అంతదూరం నడవడమంటే మూర్ఛ వచ్చినంత పనవు



FDS AG 1659 TEL A

తుంది మూర్తిలో ఆతృత ఒక వైపు, అలజడ మరో వైపు చంచల స్వభావంతో మెంటల్ స్ట్రెయిన్ అనుభవించి చటుక్కున బస్సు ఎక్కేశాడు

బస్సు ఏమంత రద్దీగా లేదు. సీట్లో కూర్చున్న ఒక వ్యక్తి కృష్ణమూర్తిని చిరునవ్వుతో పలకరించాడు. కృష్ణమూర్తి కూడా తిరిగి జవాబుగా నవ్వాడు నవ్వాడేగాని మనసంతా ఎన్నిది పైసలు దండగవుతుందేనని. పండ్లపొడి పొట్లాం వచ్చేదికదా అని మధన పడసాగాడు.

'ఎంతవరకండీ? ఇంటికేనా? అంటూ పలకరించాడు యిందాకటి వ్యక్తి రాజుగారు.

కృష్ణమూర్తి కంగారులో వున్నాడేమో తొందరగా "ఆ? బజారునించి యింటికే" అంటూ చేతిలో సంచి చూపాడు

అంతలో రాజుగారి సీటు ప్రక్కన చోటు ఖాళీ అయింది. "రండి... రండి మూర్తిగారు" అంటూ రాజుగారు తన ప్రక్కన కూర్చోపెట్టుకున్నాడు.

కండక్టరు ఒకొక్కరివద్ద టికెట్స్ కట్ చేసుకుంటూ వస్తున్నాడు. కృష్ణమూర్తి తనటికెట్టు గురించే ఆలోచిస్తున్నాడు. తనకుదూరంగా వున్న కండక్టరును చూడగానే, అప్పటివరకూ లేని క్రొత్త సంచలనం, అలజడి రేగింది.

'కొంపదీసి ఈయనగారికికూడాటికెట్టు తీయాలి గాబోలు' అనుకున్నాడు మనసులోనే.

'ఎంతవరకు వస్తున్నారండీ?' ఇగిర్చిపోయిన గొంతుకతో, బాధగా అడిగాడు కృష్ణమూర్తి. పైకి కనపడకుండా,

" మీస్టాపు ముందరికే, లలితానగర్ వరకు" నిర్లిప్తంగా జవాబిచ్చారు రాజుగారు

కృష్ణమూర్తికి చిన్నగా వణుకు పుట్టుకొచ్చింది. తన మనసులో—ఏం చేయను భగవంతుడా, ఈయనగారు టౌనునుండి వస్తున్నట్టున్నాడు: టికెట్టు కొనేట్లు లేదు. అసలు టికెట్టు తీసుకోవాలన్న ఉద్దేశమే లేనట్లుంది. జేబులో నుంచి డబ్బులు తీయడేం?.... మనిషిలో చలనమే లేదు చల్లగాలి వీస్తుంటే రోడ్డుమీదికి. యిళ్ళమీదకి దృష్టి సారిస్తాడే తప్ప కండక్టరు దగ్గరకొస్తున్నట్లు గుర్తించదేమి? ఏమిటీయన తతంగం? కృష్ణమూర్తి మనసులో మనసులేదు. లోభికి వాలుగం దాలా నష్టమే నన్నట్లుంది! శంకిస్తునే బస్సుఎక్కితే కీడు ఎదురైందనుకున్నాడు

రాజుగారి వైపు మరోమారు నిశితంగా చూచాడు టెరికాట్ ప్యాంట్, టెర్లిన్ చొక్కా నడుంమీద ఖరీదైన బెల్టు, నల్లటిపొడుగాటి షూ, కళ్ళకు చలువ అద్దాలు. చేతికి సికో వాచి. యింతటి అత్యంత అధునాతనంగా వయసును మరచిపోయి తయారైన మనిషి, పక్కనున్న మిత్రుడికి ఎనిమిది పైసల టికెట్టుకొన్న తీయకుండా, ఎందుకలా ఉదాసీనంగా చూస్తూ, నవ్వుతూ వూరుకుంటాడు.

ఇలాంటి ఘరానా పెద్దమనుషుల బుద్ధులు పట్టలేం. 'పక్కన చోటు యివ్వటం, తనచేత టికెట్టు కోసమా?' ఆలో

చనలతో నలిగిపోసాగాడు.

రూపాయినోటు మార్చాలి. లేకపోతే మర్యాద వుండదు. డబ్బుగలవాడిని పేద వాడికున్న డబ్బుతోనే కొలవాలి. అప్పుడే అతనికి మంచీ, మర్యాద, పేరు ప్రతిష్టా వస్తున్నట్లు గ్రహించాడు.

టౌనునించి ఇరవైరెండు రాజుగారి టికెట్టు. నా టికెట్టు ఎనిమిది పైసలు. మొత్తం ముప్ఫై పైసలు. అరముక్క సబ్బుబిళ్ళ వస్తుంది. రెండోక్లాసు చదువుతున్న బాబికి ఎక్సరసైజు పుస్తకానికి కాయితాలు కొనుక్కోవచ్చు. లేకపోతే రాత్రికి అర్ధపావు పెసరపప్పు వస్తుంది" కృష్ణమూర్తి తీవ్రమైన ఆలోచనలతో సతమతమైపోసాగాడు.

కండక్టరు దగ్గర కొచ్చేడు. కృష్ణమూర్తి గుండెలు దడదడ లాడేయి అతడి లేమి ఆ విధంగా బహిరంగ పరిచి భయపెడుతోంది.

"టికెట్టు తీయకండి కృష్ణమూర్తి గారు" అకస్మాత్తుగాఅన్నారు రాజుగారు,

కృష్ణమూర్తికి ప్రాణం లేచివచ్చింది మనసు చల్లబడింది. కాని స్పందన తగ్గ లేదు. రాజుగారి వైపు చూసాడు.

కండక్టరు మరికొంచెం ముందుకు వచ్చాడు. కృష్ణమూర్తికేమీ తోచటం లేదు తనని టికెట్టు తీయవద్దన్నాడు. బాగుంది. అయితే ముందు అతడన్న టికెట్టు తీయాలా, లేదు. తనని తీయన వ్వడం లేదు.

మొగమాటంలో పెట్టేశాడు. ఇరుకున బిగించి ఏడిపిస్తున్నాడు. మాట పట్టింపు కోసం అలాఅని వుంటాడనుకున్నాడు.

ముప్ఫై పైసలు చెల్లించి రెండు టికెట్లు తీసుకోవాలనుకున్నాడు. కండక్టరు కృష్ణమూర్తిని దాటి అవతలి వాళ్ళవైపు వెళ్ళిపోయాడు.

## నిక్సన్ ఛలోక్తి : ఇజ్రేలీ ప్రధాని జవాబు

అమెరికన్ సెనెట్ సభ్యులలో ఒకరు తన ఉపన్యాసానికి ఉపోద్ఘాతంగా ఒక ఛలోక్తి విసిరారట. ఇజ్రేల్ ప్రధాని శ్రీమతి గోల్డా మేయర్ తో ముచ్చటిస్తూ ప్రెసిడెండ్ నిక్సన్ ఉన్నతస్థానంలో వున్న జనరల్స్‌ను అమెరికా, ఇజ్రేల్ మార్చుకుంటే బాగుంటుందన్నాడట. అంతటితో ఆగక, మీ జనరల్ మోషీ దయాన్‌ను, ఇజ్‌హాక్ రాబిన్‌ను మాకు పంపండని కోరాడట.

"ఓ! భేషుగా మార్చుకుందాం" అన్నదట శ్రీమతి మేయర్! 'అయితే మీ జనరల్ మోటార్స్, జనరల్ ఎలక్ట్రిక్ మాకు అప్పగించాలి' అని దెబ్బకుదెబ్బ కొట్టిందట!

ద్వారకా దాటి డైమండ్ పార్క్ జంక్షన్ చేరుకుంది బస్సు. కృషమూర్తి చూస్తునేవున్నాడు. రాజుగారి సర్వసంగ పరిత్యాగిలా కూర్చున్నాడు. మూర్తికి అతని పై కోపం తారాస్థాయి నందుకుంది, మనసులో తిట్టుకున్నాడు. చీదరించుకున్నాడు. పెద్దమనుషులందర్నీ తనివితీరా దూషించాడు. ఏహ్యభావంతో, అసహ్యమైన చూపులతో చూచాడు.

లలితానగర్ జంక్షన్ రాగానే రాజుగారు అకస్మాత్తుగా సీటులోనించి లేచి "వెళ్ళొస్తానండీ మూర్తిగారు" అని చెప్పి గబగబ బస్సులోనించి దిగిపోయాడు,

క్లీనర్ విజిల్ వేశాడు, బస్సు కదిలిపోయింది. మూర్తిమనసు కుదుటపడింది, ముప్పై పైసలు నిష్కారణంగా వూడిపోను అనుకున్నాడు,

దొండపర్తి జంక్షన్ వచ్చింది. తొందరగా బస్సు దిగిపోతూ, రాజుగారినుంచి అసలు టికెట్టే తీసుకోవటం మరిచిపోయాను తనలో తాను విసుక్కున్నాడు,

కండక్టరు చేతికి పది పైసలు ఇవ్వబోయాడు అతిమర్యాదతో.

"టికెట్టు అవసరం లేదు. దిగిపోండి" అన్నాడు.

"ఏం ఎందుచేత?" చికాకుగా అడిగాడు మూర్తి,

"ఇది రాజుగారి బస్సే కదండి" అంటూ విజిల్ వేశాడు. కండక్టర్ టికెట్ టికెట్ అంటూ అరుస్తున్నాడు, కృష్ణమూర్తి బిత్తరపోయి, క్లీనరు, కండక్టరు బస్సువైపు చూస్తూ నిలుచుండిపోయాడు.


## 'రుద్రమణీస్ వైన్ స్టోర్సు'

గోపాలస్వామివారి వీధి, నిడదవోలు.

ప్రొప్రయిటర్ :

### ఉదయశంకర్

మా వద్ద స్వదేశ, విదేశ బ్రాందీ, విస్కీ, రమ్ మరియు జిన్ సరసమైన ధరలకు దొరకును.

ఎల్లవేళల చల్లని బీరు దొరకును.

**CUSTOMERS SATISFACTION IS OUR MOTTO.**